01ATP22.qxd:01ATP22.qxd 01/01/01 6:18 AM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 23 ఆగస్టు 2022 పేజీలు : 04

ఈ క్రాప్‌లో వాస్తవ పంట వివరాలే నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త బ్యూరో

ఈ క్రాప్‌లో వాస్తవ పంటల వివరాలు మాత్రమే నమోదు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఈ క్రాప్ నమోదు పూర్తయిన తర్వాత సచివాలయాల వారీగా లిస్టు ప్రదర్శించి గ్రామ సభల ద్వారా సామాజిక తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ-క్రాప్‌లో క్షేత్రస్థాయిలో వేసిన పంటలకు భిన్నంగా పంట నమోదు చేపడితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంపై మాట్లాడుతూ.. ఇంటి పట్టా పొందిన డ్వాక్రా మహిళలకు బ్యాంకు లోన్‌పొందే అవకాశంపై అవగాహన కల్పించాలన్నారు. అతి తక్కువ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న నాన్‌స్టార్టెడ్ ఇళ్లను వెంటనే ప్రారంభించేలా చూడాలన్నారు. బిలోబేస్ మెంట్ లెవెల్ నుంచి బేస్‌మెంట్ స్థాయికి ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. పిఎఫ్ఎంఎస్ సాంకేతిక సమస్యల కారణంగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే లబ్దిదారులకు మంజూరయ్యేలా చూడాలన్నారు. హౌసింగ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు అందుబాటులోకి తెచ్చిన యాప్‌లో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణాల వివరాలు అప్‌డేట్ చేసేలా చూడాలన్నారు. యాప్‌లో నమోదు చేసిన వివరాల ఆధారంగా భవిష్యత్తులో హౌసింగ్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగులకు నిర్దేశించిన పాఠశాలల తనిఖీ లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. కంసిస్టెట్ రిథమ్ యాప్‌లో తనిఖీ వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రీ సర్వే వేగవంతం చేయాలని ఆర్డిఓలను ఆదేశించారు. మ్యూటేషన్ల కోసం వచ్చిన అర్జీలను పరిష్కరించిన తర్వాత సంబంధిత కేసుల్లో రీ సర్వే చేపట్టాలన్నారు. మిల్క్ కూలింగ్ యూనిట్ల కోసం స్థల సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. రానున్న రోజుల్లో స్పందన కార్యక్రమానికి ఎక్కువ అర్జీలు వచ్చే ప్రాంతాలను వేరు చేసిసచివాయాల వారీగా ప్రత్యేక అధికారిని నియమించి మెరుగైన పరిష్కారాలు అందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆన్సెట్ సీఈఓ కేశవనాయుడు, వ్యవసాయశాఖ జెడిచంద్రనాయక్, సిపిఓ ప్రేమ్‌చంద్, జడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, పంచాయితీరాజ్ ఎస్ఈ భాగ్యరాజ్, డిఎస్ఓ శోభారాణి పాల్గొన్నారు.

కృష్ణాజలాలతో జిల్లా సస్యశ్యామలం-మంత్రి

- రైతుల ఆకాంక్షలు నెరవేరుస్తాం

బెళుగుప్ప, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండల పరిధిలో అంకంపల్లి వద్ద హంద్రీనీవా 9,10 లిస్టుల నుండి శీర్పి, బెళుగుప్ప చెరువులకు నీటిని సోమవారం మంత్రి ఉషశ్రీచరణ్, ఇన్‌ఛార్జి విశ్వేశ్వరరెడ్డి, ఎంఎల్‌సి శివరామిరెడ్డి చేతుల మీదుగా విడుదల చేసారు. ఈ సందర్భంగా వేదమంత్రాల మద్య మంత్రి చేతుల మీదుగా గంగపూజ నిర్వహించి దీపారాధన చేసి, కాలువ గుండా వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నావని, ప్రకృతి దేవుళ్లు కూడా నహకరిస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో రైతులు బాగుండాలని ముఖ్యమంత్రి అనుక్షణం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. హంద్రీనీవా నీటిని ఒక ప్రణాళిక మేరకు రైతుల అకాంక్షల మేరకు పూర్తిస్థాయిలో నీటిని అందిస్తామన్నారు. అనంతపురం జిల్లాకు హంద్రీనీవా ద్వారా రెండు లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అనేక చెరువులకు నీరు విడుదల చేశామని, మిగిలిన చెరువులకు కూడా నీరు అందిస్తామన్నారు. అనంతరం మండల వైకాపా నాయకులు మంత్రికి వినతిపత్రం అందజేస్తూ జీడిపల్లి రిజర్వాయరు ముంపు గ్రామాలకు అర్ అండ్ అర్ ప్యాకేజీ, అగిపోయిన రోడ్లు నిర్మాణాలను, 2021-22 లో పప్పుశెనగ నష్టపోయిన 1050 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని, కళ్యాణదుర్గం నుండి బెళుగుప్పకు, బెళుగుప్ప నుండి గుండ్లపల్లికి డబుల్‌రోడ్డు నిర్మించాలని విజ్ఞప్తి చేసారు. ఈ

కార్యక్రమంలో జడ్‌పిటిసి మమత, కార్పొరేషన్ డైరెక్టర్లు దుద్దేకుంట రామాంజనేయులు, రమణ, ఎంపిటిసి ప్రభావతి, శివలింగ, శ్రీనివాసులు, సర్పంచులు రమేష్, రామిరెడ్డి, కేశవరెడ్డి, ఎర్రిస్వామి, వైఎస్ ఎంపిపి పుష్పవతి, ఎంపిటిసిలు ప్రసాద్, శంకర్‌రెడ్డి, నాగిరెడ్డి, తిమ్మారెడ్డి, కరుణాకర్, నీటిపారుదల అధికారులు కేశానాయక్, పురుషోత్తం, శ్రీనివాసులు నాయక్, గుప్త, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తీర్ణులు కాలేకపోయామని క్షణికావేశంతో ఆత్మహత్యలకు పాల్పడవద్దు

- జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్. చేతన్

అధికారులతో చర్చిస్తున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి:

ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులు కాలేకపోయామన్న నెపంతో క్షణికావేశానికి లోనై ఆత్మహత్యకు పాల్పడవద్దని జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ విజ్ఞప్తి చేశారు. సోమవారం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయం నందు మినీ కాన్ఫరెన్స్‌హాలులో ఇంటర్మీడియట్ విద్య జిల్లా మానటరింగ్ మరియు సూపర్‌వైజరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తల్లి దండ్రుల ఆశయాలను నేరవేర్చుటకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు మానిసక ఒత్తిళ్ళకు గురికాబడి క్షణికావేశానికి లోనై అనాలోచిత నిర్ణయాలతో తమ జీవితాలను అంధకారంలోకి నెట్టేసుకుంటున్నారని, జీవితం చాలా విలువైందని, ఇది విద్యార్థులు గ్రహించి తదుపరి తమ లక్ష్యాలను నిర్దేశించుకొని ముందకు సాగాలన్నారు. అనంతరం విద్యార్థుల ఆత్మహత్య నివారణకు ఇంటర్మిడియట్ విద్య, జిల్లా మానిటరింగ్ మరియు సూపర్‌వైజింగ్ కమిటీ పనితీరుపై సమీక్షించారు. కమిటీ సభ్యులు సమన్వయంతో ఆయా కళాశాలల్లో పకడ్బందీ చర్యలు చేపట్టి విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపాలన్నారు. ముఖ్యంగా ప్రైవేటు ఇంటర్‌కళాశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చదువుతుంటారని, ప్రతి నెలా జిల్లాలో రెండు ఇంటర్ కళాశాలలను తప్పనిసరిగా తనిఖీ చేసి విద్యార్థులపై మానసిక ఒత్తిడి కలిగిస్తున్న కారణాలను విధిగా గుర్తించాలని, విద్యార్థులతో మాట్లాడివారికి సలహాలు, సూచనలు అందించాలన్నారు. తల్లిదండ్రులు, మరియు కళాశాల యజమానులతో కూడా మాట్లాడాలని, ఆత్మహత్యలను నివారించేందుకు మార్గనిర్దేశ్యం చేయాలన్నారు. ఈ సందర్భంగా డివిఈవో రఘునాథ్ రెడ్డి మాటాల్డఉతూ, ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఛైర్మన్‌గా సంయుక్త కలెక్టర్ చేతన్ ఉంటారని, కన్వీనర్‌గా జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రఘునాథ్ రెడ్డి, మెంబర్లుగా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్/ఉమెన్ రిప్రెజెంటేటివ్ పగడాల వరలక్ష్మి, డిఇఓ మీనాక్షి, ఐసిడిఎస్ పిడి, డిఎంఅండ్‌హెచ్ఓ తిపేంద్ర నాయక్, వైద్యశాఖ సైక్రియాట్రిస్ట్ రాజగోపాల్, ఫుడ్ సెఫ్టీ అధికారి రామచంద్ర, తస్లీమ్, ఆర్ఐఓ సురేష్‌బాబు, డిఎఫ్ఓ శంకర్ ప్రసాద్ ఉంటారన్నారు.

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి

పుట్టపర్తి, ఆగస్టు 22, ప్రభాతవార్త

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృసి చేస్తున్నదని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్ దేవ్‌సింగ్ అన్నారు. సోమవారం పుట్టపర్తి జిల్లా ఎస్‌పి కార్యాలయంలో స్పందన గ్రీవెన్స్ నందు వివిద సమస్యల గురించి ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి విచ్చేసి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని వారి నుండి ఫిర్యాదులు స్వీకరించారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పోలీసు స్టేషన్ల పరిధిలోని పోలీసు అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి పోలీస్ పరిధిలోని చట్టపరమైన సమస్యలను తక్షణమే పరిష్కారం చూపాలని, ఆదేశించారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, స్థల, రస్తా వివాదాలు, ఉద్యోగ మోసాలు, సైబర్ మోసాలు వంటి పలు సమస్యలను బాధితులు పోలీసు అధికారుల ఎదుట మురపెట్టుకున్నారు. కదిరికి చెందిన హోండా షోరూం పవన్‌కుమార్ తన ఫోన్ నెంబర్ హ్యాకు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పుట్టపర్తికి చెందిన అగ్రహారం బీబీ కదిరి పట్టణంలో తాను 60 సెంట్లు కొనుగోలు చేశానని, ఆ స్థలం జాతీయ రహదారికి పోయిందని అందుకు సంబంధించిన పరిహారం వెరొకరి ఖాతాకు వెళ్ళిందని, ఈ విదంగా వివిధ సమస్యలకు చెందిన బాధితులు 40 ఫిర్యాదులు అందేసినట్లు ఎస్‌పి కార్యాలయ సమాచార, పౌరసంబంధాల ఇన్‌చార్జ్ భాస్కర్ రెడ్డి తెలియజేశారు.

దోషులకు శిక్షలు ఖరారు : శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా వివిధ కేసులకు జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ పర్యవేక్షణంలో పోలీసు యంత్రంగం బాధితులకు తాము అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ ఎడిజె కోర్టు ద్వారా దోషులకు శిక్ష ఖరారు చేయడం జరిగిందని జిల్లా ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. . వివరాల్లోకి వెళితే 2017 సంవత్సరంలో మృతురాలు లావణ్య తల్లి రమేదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కదిరి టౌన్ పోలీస్ స్టేషన్‌లో హత్య చేశాడని నమోదైన కేసులో ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష మరియు రూ.1000ల జరిమాన విధించడం జరిగిందన్నారు. మూడు నెలలు అదనంగా జౌలు శిక్ష విధించిన ఈ కేసులో దర్యాప్తు అధికారి కె.శ్రీనివాసరావు, కోర్టు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ అయిన ఆంజనేలు వ్యవహరించారు. అలాగే తనని అత్యాచారం చేశాడని మూగ వికలాంగ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుక్కపట్నం స్టేషన్ పరిదిలో 2021 నవంబర్‌లో నమోదైన అత్యాచారం కేసులో నమోదైన 7 నెలల్లోనే త్వరితగతిన విచారణ పూర్తి చేసి నిందితుడు న్యాయస్థానంలో తప్పించుకోకుండా సాక్షాన్యధారాలను పకడ్బందీగా సిద్ధం చేయడంద్వారా నిందితుడు సాకే మహేష్(29)కు కోర్టు 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 1000ల జరిమానలేదా మూడు నెలల జైలు శిక్ష ఖరారు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు అధికారులుగా వ్యవహరించిన దిశా స్టేషన్ డిఎస్‌పి శ్రీనివాసరావు, కోర్టు మాంటింగ్ ఎస్ఐ హారున్‌బాషా, కోర్టు కానిస్టేబుల్‌గా హెడ్ కానిస్టేబుల్ శివ పూర్తి నిబద్ధతతో బాధ్యతలను నిర్వర్తించినట్లు ప్రశంసించారు. ఈ సందర్భగా ఎస్‌పి మాట్లాడుతూ, తప్పు చేసిన వారు ఎంతటివారైనా పోలీసులు, న్యాయస్థానం నుండి తప్పించుకోలేరని, దోషులు తప్పించుకోవడానికి వీలు లేకుండా విచారణ చేసి, న్యాయ స్థానంలో వీలైనంత త్వరగా శిక్షలు పడేలా చేయడంలో జిల్లా యంత్రాంగం ఎళ్ళవేళలా ముందుంటుందని, ఇందుకు ఈ కేసులే నిదర్శనమన్నారు. ఈ కేసుల యందు ఎపిపిగా సుజనా రెడ్డి వ్యవహరించారు.

స్పందన గ్రీవెన్స్‌లో అర్జీదారుల సమస్యలు వింటున్న ఎస్‌పి, ఎఎస్‌పి తదితరులు

జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కలకాలం ఉండాలని కోరుకున్న మహిళలు

- వేపచెర్లలో "గడప-గడపకూ మన ప్రభుత్వం.. - ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని ఆత్మీయ పలకరింపు

ఆత్మకూరు ఆగస్టు 22 ప్రభాతవార్త

మన అందరి ప్రభుత్వం వస్తే మీ బతుకులు మారతాయని ఆరోజు వైస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో మాట ఇచ్చాడని, మీ ఆశీస్సుతో ముఖ్యమంత్రిఅయిన తర్వాత జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు అండగా నిలబడి నిరూపించుకున్నారని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పేర్కొనా ్నరు. సోమవారం ఆత్మకూరు మండలం వేపచెర్ల గ్రామంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌బోయ గిరిజమ్మతో కలసి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి 'గడప గడపకూ మన ప్రభుత్వ్ఞకార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే, కార్యకర్తలు, వాలంటీర్ల, సచివాలయం సిబ్బంది, అధికారులతో కలసి ఇంటింటా తిరిగి మూడేళ్ళలో ప్రభుత్వం చేసినసాయాన్ని వివరిస్తూ లబ్దిపత్రాలును అందజేశారు. ప్రతిఇంటి వద్ద మహిళలు ఎమ్మెల్యేను అప్యాయంగా పలకరించారు. ప్రతి కుటుంబం ఏదో ఒక్క పథకంద్వారా లబ్ధి పొందిందని మహిళలు పేర్కొన్నారు. ఎవ్వరి ప్రమేయం లేకుండా నేరుగా మా బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారన్నారు. అకౌంట్‌లో డబ్బులు జమచేయడం ఏ ప్రభుత్వం చూడలేదన్నారు. ఇల్లాంటి ముఖ్యమంత్రి కలకాలం ఉండాలని కోరారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ వర్గాల్లో వెలుగు నింపారన్నారు. కలల్లో కూడా ఊహించని విధంగా వారి అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. గత తెలుగుదేశంప్రభుత్వం హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో దోచుకున్నారన్నారు. జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసిన వారికే పథకాలు దక్కేవన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పార్టీలకు అతీతంగా కులాలు, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. గ్రామంలో అనారోగ్యం, ఇతరత్రా సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పలువురికి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఐదు లక్షల రూపాయలు వరకు సాయం అందించారు. గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్‌కు10 లక్షల రూపాయలతో 40వేల లీటర్లు సామర్థ్యం కల్గిన ఓవర్ హెడ్ ట్యాంక్‌నిర్మాణాన్నికి ఎమ్మెల్యే, జిల్లా ఛైర్మెన్ బోయ గిరిజమ్మతో కలసి భూమిపూజచేశారు. ఈ కార్యక్రమంలో యంపిపి హేమలత, వైస్‌యంపిపి నీలిమ, మాజీకన్వీనర్ బాలు నరసింహారెడ్డి, ఫణిరెడ్డి, అతికిరెడ్డి, వాసుదేవారెడ్డి, యంపిటిసిలు, సర్పంచ్‌లు, డైరెక్టర్లు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గడప-గడపకూ మనప్రభుత్వం నిర్వహిస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జడ్.పి ఛైర్మెన్ బోయ గిరిజమ్మ

ఢిల్లీ చేరిన మాధవ్ పంచాయితీ

- రాష్ట్రపతిని కలవనున్న అఖిలపక్ష మహిళా నేతలు

ఢిల్లీలో అఖిలపక్ష రాష్ట్ర మహిళ నేతలు , చర్చిస్తున్న మహిళా నేతలు

పెనుకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియో వ్యవహారంపై రచ్చ జరుగుతున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో రాష్ట్ర అఖిలపక్ష మహిళా నేతలు థర్డ్ పిక్చర్ వ్యవహారం ఢిల్లీకి తీసుకెళ్లారు. అఖిల పక్ష మహిళా నేతలు ఈ వ్యవహారంపై మంగళవారం రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును కలవనున్నట్లు అఖిలపక్ష మహిళా నేతలు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై దేశంలో ఎక్కడా లేని దారుణాలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 60 ఏళ్ల నుంచి ఐదేళ్ల పిల్లల వరకు దారుణాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళల పరిస్థితి దారుణంగా ఉందని వారు వాపోయారు. ఇలాంటి దారుణాలకు ముఖ్య కారణం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని విమర్శించారు.

దిశ చట్టమన్నారు. ఎక్కడా కూడా అమలు చేసిన పాపాన పోలేదని ఆరోపిం చారు. మహిళలను అసభ్యకరంగా మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వెక్కిలిగా నవ్వడం బాధాకరమన్నా రు. సభ్య సమాజం తలదించుకు నేలా వ్యవహరించిన ఎంపి 14వ తేదిన జిల్లాకు వచ్చిన నేపథ్యంలో ఆయనకు ర్యాలీ సన్మానాలు చేయడం శోచనీయమన్నారు. అతను స్వాతంత్ర్య సమరయోధు డా..? లేక రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొచ్చాడా..? అని వారు ప్రశ్నించారు. కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేయడం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌లెడ్డికి చెల్లుతుందన్నారు.

ఇలాంటి ఎంపి పార్లమెంట్‌లో అడుగు పెడితే భారత రాజ్యాంగమే మహిళలకు అవమానం చేసినట్లు భావించాలన్నా రు. ఎంపి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని రాష్ట్రపతి,, మహిళా కమిషన్‌ను కలుస్తున్నట్ల వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి జోత్స్నా ఆంధ్రప్రదేవ్ కాంగ్రెస్ మహిళా వైస్‌ప్రెసిఎంట్ పద్మశ్రీసుంకర, ఉమెన్స్ రైట్ మహిళా ప్రెసిడెంట్ కీర్తి, ఆల్ ఇండియా డెమోక్రటీస్ ఉమెన్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్, సిపిఐ పుణ్యవతి, ఎస్ఎస్ఐడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి రాణి, రాయలసీమ నుంచి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహకకార్యదర్శి సవితమ్మ గుంటూరు మహిళా టిడిపి అధ్యక్షురాలు జయలక్ష్మి, తెలుగు దేశం స్టేట్ జనరల్ సెక్రెటరీ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

ఇక స్కూల్ పిల్లలకు...బ్యాగ్‌ల మోత తగ్గినట్లే...!

- అమల్లోకి స్కూల్ బ్యాగ్ పాలసీ-2020 - గరిష్టంగా పుస్తకాల బరువు 4.732 కిలోలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఇక నుంచి స్కూల్ పిల్లలకు బ్యాగ్‌ల బరువు తగ్గనుందా అంటే...! అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రతి రోజూ పాఠశాలలకు పుస్తకాలన్నీ మోసుకెళ్ళే పద్ధతికి పాలన విద్యాశాఖ స్వస్తి పలకనుంది. ఏరోజుకారోజు సబ్జెక్టుల వారీగా అవసరమైన పుస్తకాలు మాత్రమే విద్యార్థులు తెచ్చుకునే విధానం స్కూల్ బ్యాగ్ పాలసీ-2020 అమలుకు ఏపి రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. జాతీయ విద్యా విధానం, మానవ వనరుల మంత్రిత్వ శాఖ సుచనలకు అనుగుణంగా పిల్లల స్కూల్ బ్యాగ్ ఎంత బరువు ఉండాలి అనే దానిపై నిబంధనలు రూపొందించారు. తాజా నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాల...వీలైనంత మేర పుస్తకాల బరువు తగ్గించేలా, టైం టేబుల్ తయారు చేసుకోవాలి. అదే విధంగా పిల్లలకు చదువు చెప్పే గంటల నిడివి తగ్గించి, సులభరీతిలో పాఠ్యాంశాలు నేర్చుకోనేలా ఎక్సు పీరియన్సియల్ లెర్నింగ్ అమలు చేయాలి. పుస్తకాలతో అవసరం లేకుండా అందుబాటులో ఉండే మెటీరియల్‌తోనే ప్రాజెక్టు వర్కులు చేయించాలి. ఒకటి, రెండు తరగతులకు అసలు హోం వర్క్ ఇవ్వకూడదు. 3,4,5 తరగతుల పిల్లలకు నేరుగా వర్క్ బుక్స్‌లోనే హోం వర్క్ రాచి, స్కూల్లోనే టీచర్స్‌కి ఇవ్వాలి. 6 నుంచి 10వ తరగతి పిల్లలకు కూడా ఇదే విధంగా అమలు చేయాలి.

విద్యార్థులకు రోజువారీ నిర్దేశించిన సబ్జెక్టులకు మాత్రమే హోం వర్క్ ఇవ్వాలి. ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు రోజూ ఒక గణిత పుస్తకం, ఇతర సబ్జెక్టులో ఏదో ఒక పుస్తకం మాత్రమే తెచ్చుకునే విధానం అమలు చేయాలి. టీచర్లు ఏ సబ్జెక్టు బోధిస్తారో ముందుగానే నిర్ణయించి, విద్యార్థులు ఆ రోజు అదే పుస్తకాలు తెచ్చుకునేవిధంగా అలవాటు చేయాలి. విద్యార్థులు పాఠశా లలకు సెమిస్టర్ల వారీగానే పుస్తకాలు తెచ్చుకోవాలి. వీలైన చోట్ల పాఠశాలల్లోనే విద్యార్థుల పుస్తకాలు ఉంచుకునేలా బాక్సులు, షెల్ఫులు ఏర్పాటు చేయాలి. వీలైతే వర్క్ బుక్స్, అసైన్మెంట్స్, డిక్షనరీలు, రిఫరెన్స్ బుక్స్, ప్రాక్టీస్ మెటీరియల్ స్కూల్స్‌లోనే ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ మార్గదర్శకాలు రూపొందించింది. విద్యార్థుల నోట్ బుక్స్ రాసే విధానంలో కూడా మార్పులు చేసింది.

1 నుంచి 5వ తరగతి పిల్లలకు కేవలం 4 షార్ట్ నోట్ బుక్స్, 6 నుంచి 10వ తరగతుల విద్యార్థులకు 7 లాంగ్ నోట్ బుక్స్ మాత్రమే ఉండాలని నిర్దేశించింది. అంటే 1 నుంచి 5వ తరగతి వరకు 1.4 కేజీ-1.7 కేజీలు, 6,7 తరగతులకు 2.5 కేజీలు, 8 నుంచి 10 తరగతుల పుస్తకాలు కేవలం 3.9 నుంచి 4.7 కేజీల బరువు మాత్రమే ఉండాలని మార్గదర్శకాలు చేసింది. స్కూల్ బ్యాగ్ పాలసీ అమలు తీరు, సాధ్యా సాధ్యాలు ఎలా ఉన్నా, ఈ విధానం ప్రకారం ఒక్కో విద్యార్థికి పుస్తకాల మోత సుమారు 10 కిలోల పై చిలుకు బరువు తగ్గే అవకాశం మాత్రం ఖచ్చితంగా ఉందన్న మాట.

నష్టపోయిన రైతుకు పరిహారం

కళ్యాణదుర్గం, ఆగస్టు 22 ప్రభాతవార్త

నష్టపోయిన రైతుకు పరిహారం అందజేస్తున్న దృశ్యం

వేరుశనగ విత్తనాల వ్యాపారి వద్ద కొన్న విత్తనాలు పొలంలో మొలకెత్తక పోవడంతో వినియోగదారుల సంఘంను ఆశ్రయిస్తే వ్యాపారితో చర్చలు జరిపి రైతులకు రూ.15వేల నష్టపరిహారం అందజేసారు. వివరాల్యోలకి వెళితే బ్రహ్మసముద్రం మండలం ముద్దలాపురం గ్రామానికి చెందిన రైతు ఎరికుల అంజినప్ప కళ్యాణదుర్గంలోని వేరుశనగ విత్తనాల వ్యాపారి గానుక నబిరసూలు వద్ద 52వేలుతో విత్తనాలు కొనుగోలు చేసారు. అయితే ఆ విత్తనాలు నాటినా సరిగ్గా మొలకెత్తకపోవడంతో వినియోగదారుల సంఘాన్ని ఆశ్రయించారు. దీంతో వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిశోర్‌కుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు రాజశేఖర్‌చౌదరి, జర్నలిస్టు లింగప్రసాద్, రాయలదొడ్డి నాగభూషణచౌదరి తదితరులు వ్యాపారికి నచ్చచెప్పడంతో రూ.15వేల నగదు పరిహారం చెల్లించారు. తనకు న్యాయం చేసినందుకు రైతు కృతజ్ఞతలు తెలిపారు.

లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో అన్నదానం

లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో అహారం పంపిణీ చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, ఆగస్టు 22 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి అవరణలో సోమవారం సర్టిఫికేట్ల కోసం వచ్చే దివ్యాంగులకు, చికిత్సల కోసం వచ్చే రోగులకు లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిశోర్, జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్య క్షులు లింగప్రసాద్‌లు ప్రసంగిస్తూ అన్ని దానాల కంటే ఆకలిని తీర్చే అన్నదానం మహోన్నతమైనదని, మనిషికి ఎంతిచ్చినా, ఏమిఇచ్చినా ఇంకా కావాలనే అంటారని, అయితే భోజనం వద్ద మాత్రమే ఇక చాలు అంటూ సంతృప్తిని వ్యక్తం చేస్తారన్నారు. వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్నదానం చేయడం ఎంతో గ్రామీణులకు ఎంతో ఊరట నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిదులు పగడాల మల్లికార్జున, కంబాల తిమ్మారెడ్డి, ప్రభాకర్, యోగానంద, మురళి,తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను అశీర్వదించిన ఉమామహేశ్వరనాయుడు

నూతన వధూవరులను అశీర్వదిస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఎఎస్ఐ గంగాధర కుమారుడు భరత్, వీణా వివాహం సందర్భంగా స్థానిక ఎస్.వి.ఎస్ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు, వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిశోర్,జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్,టిడిపి జిల్లా కార్యదర్శి తలారి సత్యప్ప, మురళి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ స్టార్ అవార్డుకు ఎంపికైన మల్లికార్జున

మల్లికార్జున

కళ్యాణదుర్గం, ఆగస్టు 22 ప్రభాతవార్త

లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో లయన్స్‌క్లబ్ క్యాలండర్ మేరకు వివిధ సేవా కార్యక్రమాలు విశేషంగా నిర్వహించిన నేపథ్యంలో కళ్యాణదుర్గం పూర్వ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పగడాల మల్లికార్జునను స్టార్ అప్ ది క్లబ్ అవార్డుకు ఎంపిక చేసారు. త్వరలోనే ప్రత్యేక వేదికపై ఈ అవార్డును అందుకోనున్నారు. మల్లికార్జునకు స్టార్ అవార్డు రావడం పట్ల కిశోర్‌కుమార్, లింగప్రసాద్; ప్రభాకర్ తిమ్మారెడ్డి,యోగానంద్ తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

గడప,గడపకు మన ప్రభుత్వం

బెళుగుప్ప, ఆగస్టు 22 ప్రభాతవార్త

కార్యక్రమంలో పాల్గొన్న విశ్వ

మండల పరిధిలో అవులెన్న గ్రామంలో సోమవారం గడప,గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ఉరవకొండ ఇన్‌ఛార్జి విశ్వేశ్వరెడ్డి ఇంటింటికీ వెళ్లి అందుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పథకాలను వివరిస్తూ, ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే సూచించవలసింగిగా విజ్ఞప్తి చేసారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంభానికి సంక్షేమ పలాలు అందుతున్నాయని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, కరుణాకర్, తిమ్మారెడ్డి, నాగిరెడ్డి,శ్రీనివాసులు, నారాయణస్వామి, గోపాల్,తిప్పయ్య, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

నవరత్నాల పేరుతో సీయం జగన్ మోసం చేస్తున్నారు

విడపనకల్లు, ఆగస్టు 22 ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. తిరుపతి జనవాణిలో మాట్లాడిన జనసేన అధినేత పవన్ ప్రజల సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ, వాటి పరిష్కారం కోసం కృషి చేసే దదిశగా జనసేన పవన్ .. జనవాణజ కార్యక్రమం ప్రారంభించిన విషయం విధితమే. తిరుపతి పరిధిలోని రానుజపల్లి జెఆర్‌ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో రాయలసీమ జిల్లాల జనవాణి కార్యక్రమంలో విడపనకల్లు మండల జనసేన పార్టీ అధ్యక్షులు టి. గోపాల్ పవన్ కళ్యాణ్‌ను కలిసి మండల వ్యాప్తంగా ప్రభుత్వ పంట నష్ట పరిహారం అధికార పార్టీ నేతలకు మాత్రమే చేయించారని తదితర అంశాలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసు కెళ్లారు.

అధినేత పవన్‌తో మాట్లాడుతున్న గోపాల్

మూడేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

- పట్టణ టిడిపి అధ్యక్షులు పసుపలేటి రాజు



ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాయదుర్గం టౌన్, ఆగస్టు 22 (ప్రభాతవార్త)

మూడేళ్ల వైసీపీ పాలనలో రాయదుర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమేనని పట్టణ టీడీపీ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు విమర్శించారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని 17, 18 వ వార్డులో విస్తృతంగా పర్యటించి. ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్ళు పూర్తి కావస్తున్నా పట్టణంలో ఒక్క ఇళ్లు కూడా పూర్తిగా కట్టించలేదన్నారు. పట్టణంలోని వెంకటేశ్వర మాన్యంలో మౌళిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. మురుగు కాలువ నీళ్లు ఎక్కడికక్కడే నిలిచి, దోమలకు నిలయంగా మారుతోందన్నారు. దోమలు వ్యాప్తి చెంది ప్రజలు సీజనల్ వ్యాధులకు గురవుతున్నారన్నారు. డ్రైనేజి వ్యవస్థ సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. మునిసిపల్ అధికారులు స్పందించి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో వార్డు ఇంచార్జ్‌లు కరెన్న, వేణు, కౌన్సిలర్ ప్రశాంతి, పట్టణ ప్రధాన కార్యదర్శి వినాయత్, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు కడ్లిపూడి మహబూబ్‌బాషా, నియోజకవర్గ మహిళా అధ్యక్షులురాలు బండి భారతి, జిల్లా బిసి సెల్ నాయకుడు సురేంద్ర, మాజీ కౌన్సిలర్లు బీగాల ఉమ, వై. వెంకటేసులు, కెడిమి తిప్పేస్వామి, అబ్దుల గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

నారాలోకేష్ అరెస్టు అప్రజాస్వామికం

నవీన్

అమరాపురం, ఆగస్టు 22 (ప్రభాతవార్త)

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి యువనేత నారాలోకేష్‌ను రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సత్యసాయి జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ఆగ్రహారం నవీన్ ఆరోపించారు. రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే సంబంధిత నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించడానికి కూడా ప్రజాస్వామ్యం లేదా అని ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లాకు వెళ్తున్న నారాలోకేష్‌ను అరెస్టు చేయడం చాలా సిగ్గు చేటని ఖండించారు. పలసాలో ఇసుక దోపిడిని ప్రశ్నించిన టీడీపీ కౌన్సిలర్‌పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడడంతో అతనికి అండగా ఆదుకోవడానికి బయలు దేరిన లోకేష్‌ను అరెస్టు చేయడం సరికాదన్నారు. పట్టపగలే అమాకులపైన దళితులపైన దౌర్జన్యాలు హత్యలు చేస్తున్నా అడిగే నాథుడే కరువైయ్యారన్నారు. రాష్ట్రంలో వైసీపీ ఆరాచాకాలను ప్రజలు గమనిస్తున్నారని.. తగిన సమయంలో ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో జరిగే ఆరాచకాలను, హత్యలను, దౌర్జాన్యాలపై చర్యలు తీసుకుని అరికాట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఘనంగా సిద్ధేశ్వరుని ఎగడజాతర దృశ్యం

అమరాపురం, ఆగస్టు 22 (ప్రభాతవార్త)

ఎడగ జాతర దృశ్యం, ప్రత్యేక అలంకరణలో సిద్ధేశ్వర స్వామి

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమేన హేమావతిలో వెలసిన హేంజేరు సిద్ధేశ్వర స్వామి దేవాలయం నందు సోమవారం ఎగడ జాతర ఉత్సవాలు వైభవపేతంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అర్ధరాత్రి సిద్ధేశ్వరస్వామి దేవాలయం నందు అన్నప్రాసన ఏర్పాటు చేసి గ్రామ పెద్దల సమక్షంలో స్వామి వారికి ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు సిద్ధేశ్వరస్వామికి పలు పూజలు, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. శ్రావణ మాసం చివరి ఆదివారం పురాణత కాలం నుండి గ్రామ పెద్దల సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు.

పత్తి చెట్ల పికివేత రూ. 2 లక్షల ఆస్తి నష్టం

- ఆదుకోవాలని బాధిత రైతు విన్నపం

అమరాపురం, ఆగస్టు 22 (ప్రభాతవార్త)

పత్తి మొక్కుల చూపిస్తున్న రైతులు

మండల పరిధిలో హేమావతి గ్రామ పంచాయతీ పరిధిలోని హేమావతి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలో వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న చిక్కరంగప్ప కుమారుడు రంగనాథ్ చెందిన పొలంలోని గత నాలుగు రోజులు క్రితం 350 పత్తి మొక్కలను పికివేసిన విషయం విధితమే.. ఈ ప్రాంతంలో అత్యధిక సంఖ్యలో పత్తి పంట లాభసాటిగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో రైతులు పత్తి పంటను సాగు చేస్తున్నారు. వాలంటీర్‌గా ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి ఏలాంటి తారతమ్యం లేకుండా అందజేస్తున్నారు. కెంకెర గ్రామంలో మంచి పేరు సంపాదించుకుంటున్నాననే కుట్రతో తన పొలంలో పత్తి చెట్లను పెరికివేసి నష్టం పర్చారని రంగనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల పాటు కంటికి రెప్పలా పత్తి పంటను కాపాడుకున్నాననీ.. పంట చేతికందే సమయంలో గుర్తులు తెలియని వ్యక్తులు ఇలాంటి దుర్మార్గానికి పాల్పడడంతో దాదాపు 2 లక్షల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు చొరవ తీసుకుని పత్తి పెరికివేసిన దుర్మార్గాలను వెంటనే గుర్తించి అదుపులోకి తీసుకుని మరో మారు ఇతర రైతులకు ఇలాంటి సంఘటనలు జరుగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి పంట నష్టపరిహారం అందేలా చూడాలని బాధిత రైతు వాలంటీర్ రంగనాథ్ విన్నవించారు.

చవితి ఉత్సవానికి అనుమతి తప్పనిసరి

ఎస్ఐ సురేష్‌బాబు

విడపనకల్లు, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఈనెల 31న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలో పందిళ్ళ మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించదలచిన వారు తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి పొందాలని విడపనకల్లు ఎస్ఐ సురేష్‌బాబు సోమవారం మీడియా సమావేశంలో తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విగ్రహ ఏర్పాట్ల అనుమతుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని.. ప్రతి సంవత్సరం మాదిరిగా వినాయక ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుంచి పొందిన అనుమతి పత్రాలతో ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల వివరాలను తప్పని సరిగా జత చేసి పోలీసు స్టేషన్ నందు అందజేయాలన్నారు. దరఖాస్తు పరిశీలించిన తరువాత అనుమతులను అందజేస్తామన్నారు. అనుమతులు లేకుండా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తే అలాంటి నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్‌బాబు హెచ్చరించారు.

గేట్స్ కళాశాలను అటానమస్ కళాశాలగా రూపొందిస్తాం - ఎండి రఘునాథరెడ్డి

గేట్స్ కళాశాల ఎండి రఘునాథరెడ్డి

గుత్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో దాదాపు రెండు దశాబ్దాల పైబడి అప్పట్లో అందుబాటులో లేని ఇంజనీరింగ్ విద్యను గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అందిస్తూ వేల మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారిని తీర్చిదిద్దిన గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ సర్టిఫికెట్ ప్రకటించారు. ఈ సందర్భంగా గేట్స్ కళాశాల ఇంజనీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ రఘునాథరెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతూ తమ కళాశాలకు ఈ సర్టిఫికెట్ ప్రదానం కావడం వల్ల తమపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. కళాశాల ఫ్యాకెల్టీ, అధ్యాపకుల సహకారంతో కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ కొన్ని వేల మంది క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగాలు పొందారన్నారు. యూనివర్సిటీకి అనుబంధంగా అఫ్లియేటెట్ అనుబంధంగా వున్న గేట్స్‌ను త్వరలో స్వయం ప్రతిపత్తి గల అటానమస్ కళాశాలగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థుల్లో వారి నైపుణ్యత పెంపొందిస్తూ ఉద్యోగ అవకాశాలే కాకుండా వందలాది మందికి ఉపాధి కల్పించే యువ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కళాశాల యాజమాన్యం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ సహకారంతో నైపుణ్యత శిక్షణ కేంద్రాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగి వున్న ప్రతిభను వెలిసి తీసేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గేట్స్ కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ వికె వాణి పాల్గొన్నారు.

ఆర్ఐ దాడి యత్నంకు నిరసనగా ఎంఆర్‌పిఎస్ నిరసన

గుత్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్ నాయకులు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపల్ పరిధిలోని ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అపశృతి నెలకొంది. కోట ప్రాంతంలో ఎమ్మెల్యే పర్యటిస్తుండగా సమీపంలో మండల ఆర్ఐ గోపినాథ్‌పై వైసిపి నేత కెఎస్ ఉమర్, అతని కుమారుడు దాడికి యత్నించారు. ఓ స్థల వివాదం కారణంగా వారు ఈ రీతిన దురుసుగా వ్యవహరించారు. తాను నిబంధనల మేరకు వ్యవహరిస్తున్నానని ఆర్ఐ చెప్పినప్పటికి అకారణంగా తనను దుర్భాషలాడుతూ దాడికి యత్నించారని ఆర్ఐ వాపోయాడు. జరిగిన సంఘటనపై ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజనప్రసాద్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. దళితుడు అయినందువల్ల ఆర్ఐ పట్ల అమానుషంగా ప్రవర్తించారని కారకులైన వారిపై ఎస్‌సిఎస్‌టి కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దాడి సంఘటన పట్ల సయోధ్య కుదిర్చేందుకు వైకాపా నేతలు యత్నిస్తున్నారు. అయితే ఈ సంఘటనపై తాను పోలీసులను ఆశ్రయిస్తామని ఆర్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ మహబూబ్‌బాషకు వినతిపత్రం అందచేశారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

భూమిపూజ చేస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త

గుత్తి మండలంలోని ఎంగిలిబండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నాడు -నేడు పథకం మేరకు అభివృద్ధి పనులకు వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. దాదాపు 2 లక్షల అంచనా వ్యయంతో పాఠశాలకు ప్రహరీ నిర్మించేందుకు నిధులు మంజూరయ్యా యన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల అవసరాల దృష్ట్యా ప్రభుత్వం ద్వారా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దీప్తి ఇమానియల్, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్‌యాదవ్, బిసి సెల్ కార్యదర్శి రాము, బేడల వెంకటరాముడు, గండికోట నారాయణస్వామి పాల్గొన్నారు.

మెగా అభిమానులచే రక్తదాన శిబిరం

రక్తదాన శిభిరాన్ని ప్రారంభిస్తున్న తహశీల్దారు, ఎంపిడిఓ, ఎస్ఐలు

సోమందేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త

సుప్రసిద్ధ నటుడు, మెగాస్టార్ చిరంజీవి 67వ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు మండల కేంద్రమైన సోమందేపల్లిలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో మెగా రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా తహశీల్దారు మురళీ కృష్ణ, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎస్ఐ విజయ్‌కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవి సినీ పరిశ్రమకు చేసిన సేవలను వారు కొనియాడారు. అనంతరం సుమారు 100 మంది దాకా ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని వారు ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ విజయ్‌కుమార్ చిరంజీవి భర్తడే కేక్‌ను కట్ చేసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. చిత్ర పరిశ్రమలో ఎన్నో కష్టనష్టాలను కూర్చి చిరంజీవి మెగాస్టార్ స్థాయికి ఎదిగారన్నారు. ఆయన ఆలోచన రూపమే బ్లడ్‌బ్యాంకు అని చిరంజీవి చారిటబుల్ ట్రస్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రరాష్ట్రాలలో ఇప్పటికే వందలాదిమందికి రక్తదానం చేసి వారి ప్రాణాలను నిలపడం జరిగిందన్నారు. కార్య క్రమంలో చిరంజీవి అభిమానులు, బాబా, మురలీ, నవీన్, అరుణ్, మంజునాథ్, మనోహర్, శివ, ఆదినారాయణ, శ్రీనివాసులుతోపాటు సుమారు 300 మంది దాకా అభిమానులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ చేస్తేనే రైతులకు ప్రభుత్వ రాయితీలు

అగళి, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఈ క్రాప్ బుకింగ్ చేస్తేనే రైతులకు ప్రభుత్వం నుంచి అందే రాయితీలు అందుతాయని తహశీల్దారు జీలాని, ఏఓ శేఖర్‌నాయక్, ఏఇఓలు చంద్ర, మోహన్, దిల్‌షాద్‌లు, కార్తిక్‌లు అన్నారు. రైతులు వారు సాగు చేసిన వేరుశనగ, మిరప, పూలు, పత్తి, మల్బరి లాంటి పంటలను సాగు చేసి ఉంటారు. తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్, పంట రుణాలు, వడ్డీ మాఫీ, సబ్సిడి విత్తనాలు, ఎరువులు, యంత్రాలు అందుతాయని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంఎం పాళ్యం ప్రాంతంలో ఈ క్రాప్ బుకింగ్ రైతు రంగనాథప్ప పొలంలో చేశారు.

ఈ క్రాప్ బుకింగ్ చేయిస్తున్న ఏఓ, వ్యవసాయ సిబ్బంది

దళిత కుటుంబపై దాడి చేసిన వారందరినీ అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలి

- పోలీస్ స్టేషన్ ముందు బాధితులతో కలిసి ఎంఆర్‌పీఎస్ ఆందోళన

సీఐ వి.హరినాథ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో కొళాయిలను నీళ్లు రావడంలేదని సర్పంచును అడిగినందుకు దళితులను కాపు కాచి కట్టెలు, రాడ్లతో దాడిచేసి కొట్టిన బోయ సామాజికవర్గానికి చెందిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎంఆర్‌పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు యం.రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు కౌకుంట్ల రవి, తాలుకా ప్రధాన కార్యదర్శి యం.రామాంజినేయులు డిమాండ్ చేశారు. ఉరవకొండ పట్టణంలోని అప్‌గ్రేడ్ స్టేషన్ ముందు సోమవారం వారు దాడిలో గాయపడిన హరిజన చిన్న ఎన్నప్ప, అతని సోదరుడు బసప్ప, కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎస్సీ కాలనీలో గత 3,4 నెలలుగా కుళాయిలకు నీళ్లు రావడంలేదని ఊళ్లోని అందరి కుళాయిలకు నీళ్లు వస్తున్నాయని తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ వీరాంజినేయులును దళిత సామాజికవర్గాలనికి చెందిన ఆడవాళ్లు, యువకులు అడగటం జరిగిందన్నారు. సాయంత్రం బాధితులు చిన్న ఎన్నప్ప, బసప్పలు ద్విచక్ర వాహనంలో గ్రామంలోని బొడ్రాయి వద్దకు చేరుకోగానే సర్పంచ్ కుటుంబ సభ్యులు, ఆయన వర్గీయులు కట్టెలు, రాడ్లతో మమ్మల్నే ప్రశ్నిస్తావా అంటూ కులం పేరుతో దూషిస్తూ దాడిచేసి కొట్టి గాయపర్చారన్నారు. దాడికి పాల్పడిన బోయ నాగప్ప, వినోద్, సుధాకర్, శివకుమార్ తదితర 20 మందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసు నమోదుచేసి వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో న్యాయం కోసం వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలతోపాటు నిరాహార దీక్షలు చేపడుతామని స్పష్టం చేశారు. ఆందోళన అనంతరం దాడికి పాల్పడిన వారి పేర్లను పొందుపరుస్తూ బాధితులతో కలిసి సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామికు పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రాంపురం చెన్నప్ప, రాంపురం ఎల్లప్ప, పి.కౌకుంట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి:

దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మీనుగ గోపాల్ డిమాండ్ చేశారు. వెలిగొండ గ్రామానికి చెందిన దళిత కుటుంబంతో కలిసి స్థానిక ఆర్‌అండ్‌బీ అతిధిగృహంవద్ద ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. నీళ్లు అడిగినందుకు దళిత కుటుంబంపై విచక్షణారహితంగా దాడిచేసి గాయపర్చిన గ్రామ సర్పంచ్, అతని కుటుంబ సభ్యులు, అనుచరులను వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీహెచ్ఎస్ నాయకులు సోమశేఖర్, రామకృష్ణ, వీకేసీ ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడు గోపాల్, నాయకులు మహేష్, గోవిందు, పవన్, ఎన్నప్ప, శివ, ఎస్సీ ఎస్టీ ఐక్య వేదిక నాయకులు రమేష్, చిరంజీవి, హెచ్ఆర్‌సీసీ మీనుగ రవికుమార్, నరసింహులు పాల్గొన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

చిరంజీవి జన్మదిన కేక్ కట్ చేస్తున్న జనసేన పార్టీ నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 22 ప్రభాతవార్త

మెగాస్టార్, పద్మభూషణ్ చిరంజీవి 67వ జన్మదిన వేడుకలు సోమవారం ఉరవకొండ పట్టణంలో ఘనంగా జరిగాయి. చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవానీ రవికుమార్ సూచనలతో ఉదయం జనసేన పార్టీ నాయకులు స్థ

03ATP22.qxd:03ATP22.qxd 01/01/01 6:37 AM Page 1

కార్మిక వర్గాన్ని ధ్వంసం చేసేందుకే లేబర్ కోడ్‌లు అమలు చేస్తున్న మోదీ

- 44 కార్మిక చట్టాలను కొనసాగించండి - కార్మికశాఖ మంత్రుల సమావేశాన్ని రద్దు చేయండి - వామపక్ష కార్మిక సంఘాల నాయకులు

అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త బ్యూరో

.కార్మిక వర్గాన్ని కాలరాచేందుకే ప్రధాని నరేంద్రమోదీ లేబర్ కోడ్‌లు ప్రవేశ పెడుతున్నాడని వామపక్ష కార్మిక సంఘాల నాయకులు ధ్వజమెత్తారు. ఈ మేరకు సోమవారం ఎఐటియుసి, సిఐటియు, ఎఐఎస్‌టియు, ఐఎస్‌టియు నాయకులు కార్మికులతో కలిసి జిల్లా కలెక్టరేట్‌ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. ముందుగా నగరంలోని సంగమేశ్వర సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహాజంచారు. ఈ సందర్భంగా ఎఐటియు సిజిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాచేవిధంగా పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేస్తోందని మండి పడ్డారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను దేశ వ్యాప్తంగా అమలు చేసే క్రమంలో ఈ నెల 25, 26వ తేదీల్లో తిరుపతిలో ఏర్పాటు చేసిన వివిధ రాష్ట్రాల కార్మిక శాఖ మంత్రులు, అధికారుల సమావేశాన్ని వామపక్ష కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. కార్మిక చట్టానలు సవరణ చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా మోదీ ప్రభుత్వం తన పంథాను మార్చుకో వడం లేదని ఆసహనం వ్యక్తం చేశారు. కార్మికుల కడుపు కొట్టేం దుకు ప్రధాని మోదీ లేబర్ కోడ్ల ను అమల్లోకి తీసుకొస్తున్నాడని దుమ్మెత్తి పోశారు. అనంతరం వామపక్ష కార్మిక సంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్గౌడ్, ఎఐఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న, సీపీఎం అనుబంధం సిఐటియు జిల్లా ప్రదాన కార్యదర్శి నాగేంద్ర కుమార్, నాయకుడు వెంకట నారాయణ, ఐఎఫ్‌టియు నాయకుడు ఏసు రత్నం, ఎఐటియుసి నాయకులు మల్లికార్జున, రాజు, శివ, వేణు, విజయ్, దాదు, అక్బర్, బాబు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న కార్మిక సంఘాల నేతలు, కార్మికులు

పామిడి టిసి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రామచంద్రుడు సస్పెన్షన్

- విద్యార్థినీ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన రామచంద్రుడుపై పోక్సో కేసు నమోదు - ఎంఈఓ జయానాయక్‌తో విచారణ.. సస్పెన్షన్ ఉత్తర్వులను జారీ చేసిన డిఈఓ శ్యామ్యూల్

పామిడి, ఆగస్టు 22 ప్రభాతవార్త

పామిడి టిసి ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న రామచంద్రుడును సస్పెన్షన్ చేస్తున్నట్లు డిఈఓ శామ్యూల్ సోమవారం సాయంత్రం ఉత్తర్వులను జారీ చేశారు. ఉపాధ్యాయుడు రామ చంద్రుడు 9వ తరగతి చదువుతున్న విద్యార్థినీ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని బాదిత విద్యార్థినీ బందువులు శనివారం పాఠశాలలో ఆయనకు దేహశుద్ది చేసి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించటంతో సిఐ ఈరన్న పోక్సో కేసు నమోదు చేశారు. టిసి ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు.. కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ది.. పోలీ స్‌స్టేషన్‌లో అప్పగింత.. డిఈఓ ఆదేశాలతో సంఘటనపై ఎంఈఓ విచారణ.. ఉపాధ్యాయుల మద్య వర్గ విభేదాలే సంఘటనకు కారణమా.. అంటూ 'వార్త'లో కథనం ప్రచురితం కావటం అందరికీ తెలిసిందే. దీంతో డిఈఓ శామ్యూల్ జరిగిన సంఘటనపై ఎంఈఓ జయానాయక్ ద్వార విచారణ చేయిం చారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ ఆమె బందువులను విచారణ చేసిన ఎంఈఓ జయానాయక్ విచారణ పూర్తి స్థాయి నివేదికతో పాటు ఉపద్యాయుడిపై పోక్సో కేసు నమోదైనట్లు ఎఫ్ఐఆర్ ప్రతులను డిఈఓ శామ్యూల్‌కు అందజేయటంతో ఎట్టకేలకు ఉపాధ్యాయుడు రామచంద్రు డును సస్పెన్షన్ చేస్తున్నట్లు ఉత్త ర్వులను జారీ చేయటం గమనార్హం.

సస్పెన్షన్‌కు గురైన ఉపాధ్యాయుడు (ఫైల్‌ఫోటో)

ఎస్సీ విద్యార్థులకు వయస్సు మినహాయింపు ఇవ్వాలి

- స్పందనలో జిల్లా కలెక్టర్‌కు విద్యార్థుల తల్లిదండ్రుల వినతి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద విద్యార్తిని, విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 10వ తేదిన నోటిఫికేషన్ విడుదల ఏచయడం జరిగింది. అందులో భాగంగా ఈ నెల 16వ తేదీ నుంచి ఆన్‌లైన్ వెబ్‌సైట్ పోర్టల్ ద్వారా దరఖాస్తు స్వీకరణ జరుగుతుంది. అయితే కొంత మంది విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మికి కలిసి ఎస్సీ విద్యార్థులకు ఏడు సంవత్సరాల వయస్సు మినహాయింపు నివ్వాలని స్పందన కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. నాలుగు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల వరకు వెబ్ పోర్టల్‌లో దరఖాస్తుల స్వీకరిస్తున్నారని అయితే నాలుగు సంవత్సరాలకే ఒకటవ తరగతికి ప్రైవేట్ పాఠవాలల్లో ఉచిత అడ్మిషన్లు ఎలా చేపడుతారని డిఇఓను ప్రశ్నిం చారు. జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కనీసం ఐదు సంవత్సరాల నుంచి ఏడు సంవత్సరం వరకు దరఖాస్తుల స్వీకరణకు వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు. ఎస్సీ విద్యార్థులకు ఏడు సంవత్సరాల వరకు మినహా యింపు నివ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడేరు ఆదినారాయణ, నాగేంద్ర, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

శింగనమల లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయండి

- జనవాణి- జనసేన కార్యక్రమంలో వినతి

బుక్కరాయసముద్రం ఆగష్టు 22 ప్రభాతవార్త

శింగనమల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలని తిరుపతిలో జరిగిన జనవాణి-జనసేన కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌కు శింగనమల నియోజకవర్గం జనసేన నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగ వారుమాట్లడుతు 1967 సంవత్సరంలో ఎస్సీ రిజర్వువేషన్ చేయడం జరిగింది. ఇప్పటికి దాదాపు 50 సంవత్సరాలు పూర్తి కావస్తుంది. ఇక్కడ నుండి పోటీచేసి గెలుపొందిన వారు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ విప్‌లు, మంత్రులుగా పనిచేశారు. శింగనమల నియోజకవర్గం జిల్లాలోనే వెనుకబడి ఉంది. నియోజకవర్గంలో 6మండలాలు ఉన్నాయి, శింగన మల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం ,నార్పల, పుట్లూరు, యల్లనూరు మండలాలు కలవు ఈ మండలాల్లో 80శాతం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులు ఉన్నారు. ఉన్నత చదువులు చదవాలంటే ఇతర ప్రాంతాలకు వెళ్ళాలి. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక పరిస్థితులు వీటి వలన పైచదువులు చదవలేక పోచు న్నారు. డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలిని వివరిం చారు. అనంతరం నియోజకవర్గంలో పలు సమస్యలపై జనసేనపార్టీ జిల్లా అదికార ప్రతినిది సాకే మురళిక్రిష్ణ పర్యవేక్షణలో ముస్లిం మైనార్టీ దులహన్ పతకం పైన బేడ బుడగజంగాల కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చి వారి అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీరాములు, రామయ్య, కుళ్ళా యమ్మ, తాహిర్, దివ్వశ్రీ, చౌడేశ్వరి, గంగమ్మ తదితిరులు పాల్గొన్నారు.

జనసేనపార్టీ అధ్యక్షులకు వినతిపత్రం అందజేస్తున్న జనసేన నాయకులు

అర్హులైన నిరుపేదలకు 5 ఎకరాల భూమిని కేటాయించండి

- సిపిఐ మండల కార్యదర్శి రాజశేఖర్‌శెట్టి

గార్లదిన్నె, ఆగస్టు 22 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని పలు గ్రామాలలో భూమిలేని నిరుపేదలు, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు చాలామంది జీవిస్తున్నారని అలాంటి వారికి ప్రబుత్వం కేటాయించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి, డిప్యూటీ తహశీల్దారు కుమార స్వామికి వినతిపత్రం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గార్లదిన్నె మండల వ్యాప్తంగా భూమిలేని నిరుపేదలు, ఇంటి స్థలాలు లేని పేదలు చాలా మంది ఉన్నారు. చాలా మందికి ఒక్కసెంటు కూడలేని వ్యవసాయకూలీలు ఉన్నారు. వారు కూలీపనులు చేసుకుంటూ, ఎకరా రెండు ఎకరములు కౌలుచేసుకోని జీవనము చేసుకొంటున్నారు. వారందరికీ ప్రభుత్వమే సాగు భూములు గుర్తించి ఒక్కోకుటుంబానికి 5 ఎకరములు 8వ విడత భూ పంపిణీ ద్వారా లబ్దిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చాలా కుటుంబాలు ఇరుకు గదులలో జీవనము కొనసాగిస్తున్నారు. వారందరికీ కూడా ఒక్కొక్క కుటుంబానికి మూడు సెంట్ల స్థలములను మంజూరు చేసి ప్రభుత్వ మే పక్కా గృహాలను కట్టించి లబ్దిదారులకు అందజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా నాయకులు రామాం జినేయులు రాము, మండల సహాయ కార్యదర్శి రామకృష్ణ, గిర్రప్ప, నారాయణస్వామి, పెద్ద వెంకటప్ప, సావిత్రమ్మ, తిరుపా లమ్మ, తిమ్మంపేట రామకృష్ణ వెంకటేశు, చౌడమ్మ, గోపి పెనక చర్ల డ్యాం, కృష్ణ జయలక్ష్మి శివమ్మ, సరస్వతి, లక్ష్మినారాయ ణ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న సిపిఐ నాయకులు

స్పందన పిటీషన్లకు నిర్ణీత సమయంలో పరిష్కారం చూపండి - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, ఆగస్టు 22 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగి నెల్లి సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి తమ బాధలను, సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకుని 102 పిటీషన్లను ఎస్పీకి అందజేశారు. చట్టపరిధి లో సమస్యలకు తక్షణమే పరిష్కారంచూపాలని సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సమ స్యలను విన్నవించుకోవడానికి వచ్చిన పిటీషన్లకు, వారి సహాయకులకు దేవా చారిటబుల్ ట్రస్టు సహకారంతో భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అతనపు ఎస్పీ నాగేంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో పిటీషన్ల సమస్యలు వింటున్న ఎస్పీ

ఘనంగా అజా ఏకాధశి ఉత్సవాలు

పామిడి, ఆగస్టు 22 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ అనంత గజ గరుడ లక్ష్మినారాయణస్వామి, శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయాల్లో సోమవారం అజా ఏకాధశి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆయాదేవాలయాల్లో స్వాముల వారిని ప్రత్యేకంగా అలంకరించిన అర్చకులు అభిషేక అర్చ నలు, పూజలు చేపట్టారు. మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రా భిషేకం గావించారు. పంచామృ తాలు, సుగంధ ద్రవ్యాలు, జల హరిద్ర, కుంకుమ, గంధ, విభూది, రుద్రాక్ష, పుష్పా భిషేకాలు చేశారు. అర్చన, బిల్వాష్టకం, నివేదన, మంత్రపుష్ప సహిత మహా మంగళహారతి గావించి తీర్థప్రసాదాలను అందజేశారు. విష్ణు సహస్రనామ పారాయణం గావించిన భక్తులు శ్రీ దేవి భూదేవి సమేత స్వామి వారి ప్రాకారోత్సవం జరిపారు. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు ఆయాదేవాల యాల్లోని స్వాముల వారిని దర్శించుకుని పూజలు చేపట్టి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వాముల వారి కృపకు పాత్రులయ్యారు.

స్వాముల వారి ప్రాకారోత్సవం జరుపుతున్న భక్తులు

సాయిట్రస్టు ఆధ్వర్యంలో శ్రీకృష్ణభద్రా కళ్యాణం

అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త బ్యూరో

.శ్రావణమాసం చివరి సోమవారం ఏకాదశి సందర్భంగా సాయిట్రస్టు ఆధ్వర్యంలో తపోవనం శివశక్తి సాయి దేవాలయంలో శ్రీకృష్ణ భద్రాదేవి కళ్యాణం ఘనంగా జరిగింది. సోమవారం ఉదయం అభిషేకం, అర్చన, తులసి పూజ అనంతరం శ్రీకృష్ణ భద్రాదేవి కళ్యాణం మణుగూరు నాగరాజు స్వామి వేధామంత్రాల నడుమ కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సాయి ట్రస్టు అధ్యక్షుడు విజయసాయికుమార్ మాట్లాడుతూ.. భగవాన్ శ్రీసత్య సాయి బాబా ప్రవేశ పెట్టిన ఈ కళ్యాణంను సాయిట్రస్టు ఆధ్వర్యంలో మొట్ట మొదటి సారిగా నిర్వహిస్తున్నామని, శ్రీ కృష్ణ అష్ట భార్యలలో భద్రాదేవి 7వ భార్యఅని, ఆమె శ్రీకృష్ణని మేనత్త కుమార్తె అని, ఈ కళ్యాణం జరుపుట వలన లోక కళ్యాణం జరుగునని అని ముఖ్యంగా పెళ్లికాని వారు ఈ కళ్యాణం చూసి అక్షింతలు శిరస్సుపై ధరిస్తే తప్పక కళ్యాణం జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడేరు వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆంథోని రెడ్డి, సతీమణి శ్రీలతారెడ్డి, విగ్రహ దాత శ్రీనివాసులు, ఆల య ధర్మకర్త శ్రీరాములు, సాయి్ ట్రస్టు సభ్యులు నారాయణ, రాఘవేం ద్ర, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్టు అధ్యక్షుడు విజయ సాయికుమార్, మాతృ మూర్తి, వై.రుక్మిణి, ఆర్థిక సాయం అందించారు. అనంతరం భక్తు లకు ప్రాసద వినియోగం జరిగింది.

కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

జిఎస్‌టిపై కవిత్వం

- వాట్సాప్ కవితల పోటీకి ఆహ్వానం

అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త బ్యూరో

ఏమి కొనేటట్లు లేదు, ఏమి తినేటట్లు లేదు నాగులో నాగన్న, ధరల ఇట్లా మండబట్టె నాగులో నాగన్న అంటూ పెరుగుతున్న ధరల వల్ల రైతులు, మధ్యతరగతి, సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు గురించి కవిత్వం పాటలు జనం నాలుకపై నాట్యం చేస్తున్నాయి. ఈ తరుణంలో జిఎస్టి పన్నుపోటు సామాన్యులకు వెన్నుపోటుగా మారుతున్న తరుణంలో ప్రజలను చైతన్యం చేయవలసిన కవులు వాట్సాప్ కవితల పోటీ కొరకు కవితలు పంపాలని తెలుగు వెలుగు సాహిత్య, సామాజిక సేవా సంస్థ కోరుతోంది. పోటీలో పాల్గొను కవులందరూ 7382863523ఈ వాట్సాప్ నెంబర్‌కు టైప్ చేసి కవితలను మాత్రమే పంపాలని, చేతి రాతప్రతులు, ఫార్వర్డ్ ఫోటో కవితలు పోటీకి స్వీకరించము. పోటీ కోసం రాసిన కవితలు మాత్రమే స్వీకరిస్తామని తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి.రెడ్డి తెలియజేశారు. కవితలు ఈ నెల 26వ తేది రాత్రి 10 గంటల్లోపు మాత్రమే పంపాలన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోదించండి ఎంపిపి

బుక్కరాయసముద్రం, ఆగష్టు 22 ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోదించాలని ఎంపిపి సునీత అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని కెజిబివిని ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ తనిఖీలో బాగంగా తరగతి గదులను పరిశీలిచారు. తరగతులను పరిశుభ్రంగ ఉంచాలన్నారు. అనంతరం విద్యార్థులకు బోదిస్తున్న పాఠల గురించి విద్యార్థులతో చర్చించా రు. ఉపాధ్యాయులతో చర్చిస్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా కోసం ఎంతో ఖర్చు చేస్తావుంది. వాటికి దగ్గటుగ్గా విద్యను బోదించి విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చాలన్నారు. పాఠశాలకు సంబందించి ఏమైన సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు మెను ప్రకారమే భోజనం అందించాలన్నారు. విద్యార్థులకు సంబందించి పలురికార్డులను పరిశీలించారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎంపిపి సునీత

పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేయండి

- ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మీ సత్యనారాయణ

రాప్తాడు, ఆగస్టు 22 (ప్రభాత వార్త)

ఆదివారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి నియోజక వర్గంలోని ఎంపీపీలు, కన్వీనర్లు, వైస్ ఎంపీపీలతో సమావేశం నిర్వహించి పంట నమోదు ప్రక్రియ గురించి దిశా నిర్ధేశం చేశారు. ఈసందర్భంగా రాప్తాడు మండలం బొమ్మేపర్తి గ్రామంలో పంట నమో దు ప్రక్రియ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయలక్ష్మీ సత్యనారాయణరెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతి గ్రామంలో రైతులు ఇబ్బంది లేకుండా అగ్రికల్చరల్ అసిస్టెట్లను అందుబాటులో ఉండే విధంగా చూడాలని పంట నమోదు ప్రక్రి య వేగవంతా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎ.ఆనంద్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఆశ్వర్థప్ప, ఏఓ శుభకర్, అగ్రికల్చర్ అసిస్టెంట్ వీఆర్వో సర్వేయర్ ఆదిరెడ్డి, నరసింహారెడ్డి, విజయ్ భాస్కర్‌రెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు పై దిశా నిర్ధేశం చేస్తున్న ఎంపీపీ

పోలీసుల నిర్లక్ష్యంతోనే వేణుగోపాల్ దారుణహత్య

- ఓపిడిఆర్ నేతృత్వంలోని నిజనిర్ధారణ కమిటీ వెల్లడి

పామిడి, ఆగస్టు 22 ప్రభాతవార్త

మనం దినపత్రిక గుంతకల్లు ఆరీ ్ ఇన్‌చార్జ్ వేణుగోపాల్ దారుణహత్య ఉదంతంలో పోలీసుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందిని ఓపిడిఆర్ నేతృత్వంలోని ప్రజాసంఘాల నిజనిర్ధారణ కమిటీ సభ్యులు వెల్లడిం చారు. ఈనెల 14న రాత్రి పోలీస్‌స్టేషన్ సమీపంలో వేణుగోపాల్ దారుణహత్యకు గురైన సంఘ టనపై ఓపిడిఆర్ నేతృత్వంలోని ప్రజాసం ఘాల నిజనిర్ధారణ కమిటీ సభ్యులు నాగరాజు, ఉపేంద్ర, కృష్ణవేణి, ప్రకాశ్, నల్లప్ప, నరశింహులు పామిడికి చేరుకుని మృతుని బార్య, పోలీసులు, హత్య జరిగిన ప్రాంతంలోని ప్రజలను కలుసుకుని వివరాలను సేకరించారు. పాత్రికేయునిపై దాడి చేసి అత్యంత కిరాతకంగా హత్య చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు తీరని విఘాతాన్ని కలిగిస్తుందన్నారు. వేణు గోపాల్ హత్య జరిగి గంటైనా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోక పోవటంపై పలు అనుమానాలకు తావిస్తోందని వారు సకాలంలో స్పందిం చింటే ప్రక్కనున్న హాస్పటల్‌కు తీసుకెళ్ళటం ద్వార ఆయన బ్రతికుండేవారని తెలియజేస్తూ జరిగిన సంఘటనలో పోలీసుల నిర్లక్ష్యమే కారణమని మా విచారణలో బహిర్గతమైందన్నారు. ప్రభుత్వం స్పందించి పాత్రికేయుడు వేణుగోపాల్ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేసియా ప్రకటించి ఆయన పిల్లలను కార్పోరేట్ పాటశాలలో ఉచితంగా చదివిస్తూ బార్యకు ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వాలని, హంతకులు వారికి సహకరించిన వారు ఎంతటి వారైనా వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తూ మరోసారి ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మృతుని బార్యను విచారిస్తున్న దృశ్యం

తిరుపతిలో నిర్వహించే మంత్రుల సమావేశాన్ని నిరసిస్తూ ర్యాలీ, ధర్నా

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 22 ప్రభాతవార్త

కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం లేబర్‌కోడ్‌లుగా మార్చడం దుర్మార్గమని వీటిని అమలు చేయడానికి ఈ నెల 25, 26వ తేదీల్లో తిరుపతిలో భారత దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల మంత్రులు సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో 4 లేబర్ కోడ్స్‌నురద్దు చేయాలని నిరసిస్తూ అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా చేయాలని కార్మిక సంఘాల రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చాయి. పిలుపులో భాగంగా అనంతపురం కలెక్టరేట్‌వరకు అన్ని కార్మిక సంఘాల నినాదాలతో ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. ఈ ధర్నాలో ఎఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పెద్దన్న మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను కాలరాసే ఈ విధానాలకు వ్యతిరేకంగా మొ త్తం కార్మిక వర్గం అంతా సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. వెంటనే తిరుపతిలో జరిగే మంత్రుల సమావేశాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కసాపురం ఆంజినేయులు, సుధాకర్, నాగ భూషణం, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, నాగభూషణం ఆటో యూనియన్ నాయకులు, అధ్యక్షులు హాజీవలి, శ్రీవి ముక్తి సంఘటన నాయకులు మల్లేశ్వరి, ప్రమీళ, వెంకటలక్ష్మి, రాధమ్మ, దేవి మంజులతోపాటు వివిధ కార్మిక సంఘాల కార్మికులు, మహిళలు, హమాలీలు, మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల నేతలు, కార్మికులు

నిరుపేదలక భూమి దక్కే వరకు పోరాటం చేస్తాం

- న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరిన సాకే హరి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

.పేదరికమే పెనుభారంగా బతుకుతున్న నిరుపేదలకు భూ పంపిణీలో న్యాయం చేయాలని ఎస్సీ, ఎస్టీ, సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం రెవెన్యూ భవన్‌లో జరిగిన స్పందన కార్యక్రమానికి యల్లనూరు మండలం వాసాపురం గ్రామానికి చెందిన భూమిలేని నిరుపేదలైన ఎస్సీ, బిసిలకు చెందిన 60 కుటుంబాలతో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని కలిసి భూమి కావాలని సాకే హరి కోరారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు భూ బాధితులతో కలిసి బైటాయించారు. ఈసందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. వాసపురం గ్రామంలో ఎన్నో ఏళ్లుగా వ్యవసాయ కూలీలుగా ఎస్సీ, బిసిలు అనేక మంది జీవిస్తున్నారని వారికి సెంటు భూమి లేదని ఎంత కాలం ఈ పేదరిక భాదలన్నారు. 857 సర్వే నెంబర్‌లో భూమిలేని వారు అడవిని, రాళ్లగుట్టలను చదును చేసుకుంటే రెవెన్యూ అధికారులు అడ్డు చెప్పడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు వాసపురం నాగభూషణ, బుక్కాపురం మనోహర్, చింత కాయ మంద శంకర్, రామచంద్ర, రేఖల కుంట రామాంజినేయులు, రామకృష్ణ, మంజునాథ్, శ్రీనివాస్, సుధాకర్, తిరుపాల్, రాజమ్మ, లక్ష్మమ్మ, నాగమ్మ తదితర భూమి లేని పేదలు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న సాకే నరేష్ తదితరులు

తేదేపా రాష్ట్ర దివ్యాంగుల ప్రధాన కార్యదర్శిగా గోనుగుంట్ల శ్రీనివాస్ నియామకం

అనంతపురం అర్బన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

రాష్ట్ర కమిటీలో తేదేపా రాష్ట్ర దివ్యాంగుల కమిటీ ప్రధాన కార్యదర్శిగా తనను ఎంపిక చేయడం పట్ల గోనుంట్లు శ్రీనివాసులు తేదేపా అధినేత చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌కు, తేదేపా రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు పదవికి ఎంపిక చేయడానికి సహకరిం చిన అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల తేదేపా నాయకు లు కాలవ శ్రీనివాసులు, బికె.పార్థ సారధి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరికి, అధికార ప్రతినిధి సరిపూటి రమణ, నారాయణ స్వామి యాదవ్, రాష్ట్ర మేకల గొర్రెల మాజీ డైరెక్టర్ బుల్లే శివబాల, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కూచి హరి, తెలుగు యువత అధికార ప్రతినిధి శిరిశాల రాంబాబు, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి పోతులలక్ష్మినర సిం హా, అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరికి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

వైకుంఠం ప్రభాకర్‌చౌదరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న గోనుగుంట్ల శ్రీనివాస్

ఇంటర్ విద్యార్థులు పరీక్షకు హాజరు కావాలి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త

ఇటర్మిడియెట్ విద్యార్థులు పర్యవరణ విద్య ప

06ATP22.qxd:06ATP22.qxd 01/01/01 6:49 AM Page 1

అన్ని పథకాలు అందరికీ అందుతున్నాయి...ఎమ్మెల్యే పద్మావతి

బుక్కరాయసముద్రం ఆగష్టు 22 ప్రభాతవార్త

జగనన్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులు అందరికి అందుతున్నాయని శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని వడియం పేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లడుతు నేను తిరిగిన గ్రామాల్లో జగనన్న సంక్షేమ పథకాల గురించి అడిగితే అందరికి అందుతున్నాయని చెబుతున్నారని తెలిపారు.జగనన్న బటన్ నొక్కితేచాలు డబ్బులు పేద ప్రజల బ్యాంకు ఖాతల్లో పడుచున్నాయి.రూపాయి అవినీతి లేకుండ జగనన్న పరిపాలిస్తుంటే ఓర్చుకోలేని దుష్ట చతుష్టయం ఉన్నవి లేనివి కల్పిం చుకొని ప్రజలకు చెబుతున్నారు.జగనన్న వచ్చేకే రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టు శరవేగంగ పూర్తిచేస్తున్న రు.గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకంటున్నా రు.ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపిపి సునీత, జడ్పిటిసి భాస్కర్, వైస్ ఎంపిపి రామ్ గోపాల్, మండల కన్వీనర్ నరేష్, వైసిపి నాయకులు, కార్య కర్తలు బయపండ్డి, వివిద శాఖల అదికా రులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమపథకాల గురించి అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పద్మావతి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించండి - జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 22 ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వంకార్యక్రమం ద్వారా అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ నాగలక్ష్మి అధికారులకు సూచించారు. అనంతపురం జిల్లా కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో అనంతరం అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో 465 అర్జీలను ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్‌ఓ గాయత్రిదేవి, ఆర్డిఓ మధుసూధన్, జెడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డి, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసిం హారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ.. గడపగడపకు మన ప్రభు త్వం కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రజల నుంచి అందే సమస్యలను అధికారులకు పంపడం జరుగుతోందన్నారు. వాటిని ప్రాధాన్యత క్రమంలో అధికారులు పరిష్క రించాలని సూచించారు. ఇందులో ఆర్థికేతర అంశాలకు సంబంధించిన అర్జీలను వెంటనే పరిష్కరిం చాలన్నారు. స్పందన కార్యక్రమంలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్, పంచాయితీరాజ్, గ్రామ/వార్డు సచివా లయాలు తదితర శాఖలకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా అందుతు న్నాయన్నారు. అందుకు సంబంధించిన అర్జీలను జిల్లా అధికారులు మండలాధికారులతో క్రమం తప్పక సమీక్షించి వాటిని గడువు లోపు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించి జిల్లా అధికారులు వారి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌లను రోస్టర్‌లతో సహా ఏడి, వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయానికి పంపించి వెరిఫికేషన్ చేసుకోవాల్సిందిగా కలెక్టర్ సూచించారు. ఈ ప్రక్రియను శుక్రవారంలోపు పూర్తి చేయాలన్నారు. అనంతరం జాతీయ వృద్ధుల హెల్ప్‌లైన్‌కు సంబంధించి కాల్ టో ల్‌ఫ్రీ నెంబర్ 14567 అనబడే పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

రెవెన్యూ శాఖలో తహశీల్దారు పర్యవేక్షణ మరింత వేగవంతం చేయండి
- డివిజన్ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ చేతన్

ధర్మవరం, ఆగస్టు 22 ప్రభాతవార్త

డివిజన్ పరిధలోని ఏడు మండలాలలో రెవెన్యూ శాఖకు సంబంధించినటువంటి అన్ని విషయాలపై తహశీల్దారులు పర్యవేక్ష ణను మరింత వేగవంతం చేయాలని, డివిజన్ సమీక్ష సమావేశంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ అన్నారు. సోమవారం ఆర్డిఓ కార్యాలయ సమావేశ భవనంలో ఆర్డిఓ తిప్పేనాయక్ ఆధ్వర్యంలో డివిజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా డివిజన్ పరిధిలోని మండలాలలో గల ప్రగతి వివరాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ అనేది ఇక నుంచి ఉండరాదని, సూచన ఇచ్చారు. ఏడు మండలాల తహశీల్దార్లు పరిపాలన విభాగంలో వచుచ సాంకేతిక లోకములను జెసి దృష్టికి తెచ్చారు. అనంతరం జాయింట్ కలెక్టర్ చేత న్ మాట్లాడుతూ.. ఈ సమావేశంలో పెండ్లిగున్న అన్ని విషయా లను త్వరిత గతిన పూర్తి చేయవలసిన బాధ్యత తహశీ ల్దారులదేనని వారు సూచించారు. ఇక రీ సర్వే విషయంలో మరింత ప్రగతిని తహశీల్దారులు సాధించాలని ఇందుకోసం సర్వే వారితో ఎప్పటికప్పుడు సమావేశాలను నిర్వహించి కంప్యూటర్‌లో నమోదు చేయాలని తెలిపారు. చుక్కల భూములలోగానీ, రైతుకు సంబంధిం చినటువంటి భూముల్లో కానీ విచార ణను వేగవంతం చేసి న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారుల దేనని తెలిపారు. అదే విధంగా ఓటరుకు ఆధార్‌కార్డు లింక్ ప్రక్రి యను ఎటువంటి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయరాదని బిఎల్‌ఓలపై పర్యవేక్షణ జరుపుతూ ఎప్పటికప్పుడు కంప్యూట ర్‌లో నిరంతరం నమోదు చేయాలని ఆదేశిం చారు. హౌసింగ్ సైట్స్, అదే విధంగా 90 రోజుల్లో అనుమతి వచ్చిన ఇంటి పట్టాల మంజూరు విషయం లో నిర్లక్ష్యం ఉండరాదని తెలిపారు. అసైన్ మెంట్ కమి టీల ద్వారా పనులు వేగవంతం కావాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ తిప్పేనా యక్, జిల్లా సర్వేయర్ అండ్ ల్యాండ్ అధికారి రామకృష్ణన్, డిఇఓ కతిజున్ కుప్రాతోపాటు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డివిజన్ మండలాలలోని తహశీల్దార్లు, విఆర్‌ఓలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ చేతన్

కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డిఓలు, తహశీల్దారులు తదితరులు

కేంద్రం విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి
- ఉచిత విద్యుత్‌కు మంగళం పాండేందుకే రైతుల మోటార్లకు మీటర్లు - పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు బిగిస్తే ఊరుకోము - ఎపి రైతు సంఘం నాయకులు

అనంతపురం, ఆగస్టు 22 ప్రభాతవార్త బ్యూరో

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన విద్యుత్ సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ అనుబంధం ఎపి రైతు సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు కాటమయ్య,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు సంఘం నాయకులు పలువురు రైతులతో కలిసి సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రప్రభుత్వం పార్లమెంట్‌లో విద్యుత్ సవరణ బిల్లు పెట్టడాన్ని ఏపి రైతు సంఘం పూర్తిగా వ్యతిరేకిస్తోందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే వ్యవసాయం కుంటుపడిందని ఎకరాకు లక్ష రూపాయలు ఖర్చు చేసి పండించిన పంటకు 10వేలు కూడారావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పాలిట శాపంగామారిన జీఓ నెంబర్ 22ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కౌన్సిల్ సభ్యులు చలపతి, బండి రామకృష్ణ, నాయకులు నీళ్ల పాల రామకృష్ణ, సూర్యనారాయణ, నూర్ బాషా, నేసేమధు, వెంకటరెడ్డి, మారుతి, జోసఫ్, శివయ్య, గోపాల్, ప్రసాద్ నల్లవెలప్ప, రామయ్య, బాషా, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ఎపి రైతు సంఘం నాయకులు

ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుత్తి, ఆగస్టు 22 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే పరమాధిగా జగనన్న నేతృత్వంలో వైకాపా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పలు పథకాలు అమలు చేపట్టిందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గుత్తి మున్సిపాలిటీలో సోమవారం ఆయన చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కౌన్సిలర్లు నజీర్, మర్తాడ్ హసీనాతో కలిసి 12,13 వార్డుల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం అర్హులైన ప్రతి లబ్దిదారునికి అందిస్తున్న చేయూత, ఫించన్లు, పక్కాగృహాలు, విద్యాదీవెన, తదితర పథకాల గురించి వివరించారు. అర్హత వుండి ప్రభుత్వ పథకాలు పొందని వారు సంబంధిత గ్రామ, వార్డు సచివాల యాల్లో దరఖాస్తు చేసుకోవాలని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. కాగా ఆయా ప్రాంతాల్ల ప్రజలు తాగునీటి ఎద్దడి గురించి ఎమ్మెల్యే వద్ద ప్రస్తావించారు. పిఎబిఆర్ డ్వాం నుండి తాగునీటి పథకం ద్వారా వచ్చే ఏడాది మార్చిలోగా ప్రతి ఇంటికి నీటి సరఫరా అందిస్తామని ఎమ్మెల్యే వారికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ గంగిరెడ్డి, వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, కౌన్సిలర్లు శివ, ఫారుక్, వరద రాజులు, వైకాపా జిల్లా నేతలు క్రషర్ మధు సూదన్‌రెడ్డి, మాజీ ఎంపిపి కోనా మురళీధర్‌రెడ్డి, సివి రంగారెడ్డి, మాజీ జెడ్‌పి టిసి ప్రవీణ్‌కుమార్, బూత్ కన్వీనర్ రంగ స్వామి, మురళి, రషీద్, దాదు, బాబు, నిర్మలారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవిఆర్

కృష్ణా జాలాలతో కదిరి నియోజకవర్గం సస్యశ్యామలం
- రైతుల కోరికలను నెరవేరుస్తున్నాం - సాగునీటి ప్రాజెక్టుల కోసం సిఎం ప్రత్యేక దృష్టి - చెర్లోపల్లి రిజర్వాయర్ నీటి విడుదల సందర్భంగా ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, ఆగష్టు 22, ప్రభాతవార్త : కృష్ణా డెల్టా మిగులు జలాలతో కదిరి నియోజకవర్గం సస్యశ్యామలంగా రూపుదిద్దుకుంటుందని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా చెర్లోపల్లి రిజర్వాయర్ నుండి సోమవారం ప్రాజెక్టు గేట్లు ఎత్తి హంద్రీనీవా సుజల స్రవంతి పుంగనూరుబ్రాంచ్ కెనాల్ ద్వారా కదిరి నియోజకవర్గంలోని చెరువులకు నీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ కరువుకు నిలయమైన కదిరి ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురవడంతో పాటు హంద్రీనీవా నుండి చెరువులకు నీటిని మళ్లిస్తున్నామన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఈ నేపథ్యంలోనే చివరి ఆయకట్టు రైతులకు సైతం కృష్ణా జలాలను చెరువులకు నింపి సాగునీరు ఇవ్వాలన్న లక్ష్యంతో నిరంతరం తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి నిర్మించి ఇచ్చిన రిజ్వాయర్ నేడు లక్షలాది మంది రైతుల కళ్లల్లో నీటి వెలుగు జిలుగులు చిమ్ముతోందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి, జడ్పిటిసి రాధాబాయి, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కార్యక్రమంలో యంయల్ఏ సిద్ధారెడ్డి

ముగిసిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం, ఆగస్టు 22 ప్రభాతవార్త

పట్టణంలోని బ్రామ్మణ వీధిలోగల ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేది నుంచి 22వ తేది వరకు నాలుగు రోజులపాటు శ్రీకృష్ణుని ప్రతిమ పెట్టి శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం చివరి రోజు స్వామివారి ఊరేగింపు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. 8

ఈ సందర్భంగా ప్రబోధ సేవా సమితి వారు ఎమ్మెల్యే పేరిటప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీకృష్ణుని ప్రత్యేక రథముపై వివిధ రకాల పూలతో అలంక రించి, పట్టణంలోనిపుర వీధుల గుండా రథోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి పల్లకిని, ఎమ్మెల్యే మోస్తూ తమ దైవభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రకమంలో వందలాదిమంది భక్తాదులు పాల్గొని స్వామివారి అనుగ్రహంకు పాత్రులయ్యారు.

పూజల్లో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

పల్లకిని మోస్తున్న ఎమ్మెల్యే

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలందరికీ-ఇంటింటికీ సంక్షేమ పథకాలు
- రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్

కళ్యాణదుర్గం, అగస్టు 22 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలందరిదని, అందుకే ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల సంక్షేమ పథకాలన్నీ కులమతాలు, రాజకీ యాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రజలందరి ఇంటి గుమ్మాల వద్దకే వచ్చి ప్రభుత్వం అందజేస్తోందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. సోమవారం స్తానిక మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీల్లో మంత్రి గడప,గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ మంత్రి కలియతిరుగుతూ నవరత్నాల పథకాలు అందుతున్న తీరు. అవి ఎలా ప్రజలకు ఉపయోగపడుతున్నాయో అరా తీసారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నా రా..? లేదా..,..? అంటూ ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. కాలనీలోని ప్రజలతో కలివిడిగా మాట్లాడుతూ అక్కా, అమ్మఒడి వచ్చిందా..? జగనన్న అసరా ఖాతా పడిందా..? పిల్లలందరికీ జగనన్న విద్యాకానుకలు, విద్యా వసతి, విద్యాదీవెలన పథకాలు అందాయా అంటూ ప్రజలను పలకరించారు. ఈ సందర్భంగా పథకాలు అందాయని ప్రజలు జవాబు ఇస్తే అన్ని పథకాలు ఇస్తున్న జగనన్నకు ఏమి చెబుతారంటూ ప్రశ్నిస్తే జగనన్న పథకాల వల్ల ఎంతో సౌకర్యంగా ఉంటున్నామని, అయనే ముఖ్య మంత్రిగా ఉండాలని కోరుకుంటున్నట్లు జవాబు ఇచ్చారు. మరి ఓటు ఎవరికి వేస్తారంటూ ప్రశ్నిస్తె ఇంకెవ రికి జగనన్నకే అంటూ ప్రజలు చిరునవ్వులు చిందించడం విశేషం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంక టేశులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు జయం ఫణీం ద్ర, తిమ్మప్ప, ఎంపిపి మారుతమ్మ, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, కో- అప్షన్ సభ్యుడు అప్జల్, సుధీర్,తిరుమల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

గడప,గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఉషశ్రీచరణ్

మా సంక్షేమ పథకాలే మాకు ఆదరిస్తాయి : ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి

తనకల్లు, ఆగస్టు 22 ప్రభాతవార్త

.తనకల్లు మండలం, బొంతలపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని బొంతలపల్లి, హరిజనవాడ, పూలకుంటపల్లి, గ్రామాలలో సోమవారం కదిరి శాసనసభ్యులు డా.పెడబల్లి వెంకటసిద్ధారెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యకి ప్రజలు పూలమాలలు, హారతులతో ఘన స్వాగతం పలుకుతూ ప్రతి గడపకు ఆహ్వానించారు. రోజురోజుకి నూతన ఉత్సాహంతో ప్రతి ఒక్క కుటుంబ సభ్యుడిని ఆప్యాయంగా పలకరిస్తూ గడిచిన మూడు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి పాలనలో జరిగిన అభి వృద్ధిని అడిగి తెలుసుకున్నారు. 33 రకాల సంక్షేమ పథకాలలో ఏ ఏ పథకాలలో లబ్ది పొందారన్న అం శాలపై వారితో చర్చించారు. జగనన్న పాలనలో మాకు లభించవలసిన ప్రతి ఒక్క పథకం ఎటువంటి పక్షపా తం లేకుండా వాలెంటీర్ల ద్వారా పారదర్శకంగా అందుతూన్నయని మాకు ఎటువంటి లోటు లేదని ప్రజలు తెలిపారు. పలు గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే దృష్టికి ముఖ్యంగా పొజిషన్‌సర్టిఫికెట్లు కావాల ని, తీసుకురాగా అందుకు సంబంధంచిన మండల రెవెన్యూ అధికారిని పిలిచి వచ్చే వారం లోపు అవసరమైన ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్స్ అందించి ఎవరెవరికి సర్టిఫికెట్స్ అందజేశారో వారి జాబితాను తమ దగ్గరకు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని, ప్రతి గ్రామంలో జగనన్న పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఎంతో ఆత్మ విశ్వాసంతో ఉన్నారని తెలి పారు. ప్రతి ఒక్కరి నోట తమకు పెద్ద కొడుకుగా ఉన్న జగనన్నకు ధన్య వాదాలు తెలుపుతున్నా రని, రాబోయే కాలంలో జగన్ మోహన్‌రెడ్డి మరలా సీఎం కావాలని ప్రజలు ఆకాక్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పూల నరసింహులు, ఈఓ ఆర్‌డి ఆనందయ్య, ఆర్ఐ మల్లికార్జున, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ కవిత, ఏఓ శ్రీహరి నాయక్, మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, జడ్‌పిటిసి జక్కల జ్యోతి, సిఇసి సభ్యులు జక్కల ఆదిశేషు, సర్పంచులు స్వర్ణలతమ్మ, సుజాత, ఎంపిటిసిలు నాగరత్నమ్మ, హిమధర్‌రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు కొక్కంటి శ్రీనివా సులునాయుడు, మార్కెట్ యార్డు చైర్మన్ నాగిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి,చిదానందరెడ్డి, దేశాయ్ శ్రీహరిరెడ్డి, రాము కడపల, నీలారెడ్డి దుస్సాని, బడా నాగభూషణరెడ్డి, చిన్నపరెడ్డి, పోలం సిద్దారెడ్డి, కొర్నె మౌళిరెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రామ్‌దేశాయ్, ఎస్‌సి సెల్ నాయకులు శ్రీనివాసులు, రామకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ పిడుగు పెద్దన్న, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు పాల్గొన్నారు.

సమస్యలు అడిగితెలుసుకుంటున్న ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి

ఘనంగా మాజీ ఎంపిపి తరిమెల ప్రదీప్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

గార్లదిన్నె, ఆగస్టు 22 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరులో వైఎస్ఆర్‌సిపి నాయకులు మాజీ ఎంపిపి తరిమెల ప్రదీప్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు వైసిపి నాయకులు పెద్ద ఎత్తున నిర్వహించారు. మొదటగా వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి బాణాసంచాలు కాలుస్తూ 50 కేజీల కేక్‌ను కత్తిరించి కార్యకర్తల నడుమ పెద్ద ఎత్తున పుట్టినరోజు సంబ రాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు బాబాయూనిస్, ఎస్సీ సెల్ మండల కన్వీ నర్ మందడుగు లక్ష్మినారాయణ, చీమల రామకృష్ణ, బృందావనం రామాంజినేయులు, పుష్ప, మాబు, పాతకల్లుర్ చిదం బరెడ్డి, చెక్కా నాగేష్, చీమల కేశవయ్య, లక్ష్మన్న, ఎగువపల్లి రవి, సాధిక్, అంజి యాదవ్, లాలెప్ప, చెప్పల కాజా అభిమానులు పాల్గొన్నారు.

కేక్‌ను కట్ చేస్తున్న వైకాపా నాయకులు

ప్రదీప్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తలుపుతున్న దాసరి శశికళ

అనంతపురం రేంజ్ డిఐజి ఎం.ప్రకాష్ జూమ్ వీడియో కాన్ఫరెన్స్

అనంతపురం క్రైం, ఆగస్టు 22 ప్రభాతవార్త

అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ సోమవారం అనంత పురం, శ్రీసత్యసాయి, తిరుపతి, చిత్తూరు జిల్లాలోని డిఎస్పీ, ఆపై స్థాయి పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. నాలుగు జిల్లాలో ఉన్న జాతీయ, రాష్ట్రాయ రహదారులపై ఎన్ని రోడ్డు ప్రమాదాలు జరిగాయి, ఎంతమంది చనిపోయారు, డ్లాక్ స్పాట్స్ ఎన్ని గుర్తించారు, ఆయా ప్రదేశాలలో ఎలాంటి నియంత్రణాచర్యలు చేపట్టారో సబ్ డివిజన్ వారీగా సమీక్ష చేశారు. డిఎస్పీ, రవాణా అధికారులు జాతీయ రహదారులు, రాష్ట్రీయ రహదారులు విభాగాల ఇంజినీర్లు సంయుక్తంగా బ్లాక్ స్పాట్ విజిట్ చేసి రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలనా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాలెస్పీలు డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి, రాహుల్‌దేవ్ సింగ్, పరమేశ్వరరెడ్డి, అదనపు ఎస్పీలు, డిఎస్పీలు, ఆయా జిల్లాలోని కార్యాలయాల నుంచి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఐజి ఎం.ప్రకాష్

మానసిక వికలాంగురాలి అత్యాచారం కేసులో ఒకరికి పదేళ్ల జైలు శిక్ష - రూ.1000 జరిమానా

అనంతపురం క్రైం, ఆగస్టు 22 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం గసికివారిపల్లిలోమానసిక వికలాంగురాలిపై 10 నెలల క్రితం జరిగిన అత్యాచారం కేసులో ఒకరికి 10 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ అనంతపురం నాల్గవ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు వెలువరించింది. వివరాల మేరకు.. గతేడాది అక్టోబర్ 12వ తేదిన గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలిపై అదే గ్రామానికి చెందిన మహేష్ అత్యాచారం జరిపినట్లు బుక్కపట్నం పోలీస్ స్టేషన్‌లో క్రైం నెంబర్ 109/2021 యు/ఎస్ 342, 376 ఐపిసి కింద కేసు నమోదైంది. అప్పటి కొత్తచెరువు సిఐ నరసింహారావు ఆధ్వర్యంలో మహేష్‌ను అరెస్టు చేశారు. అనంతపురం దిశ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు దర్యాప్తు చేపట్టి ఆ నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో ఈ కేసును సమగ్రంగా విచారించిన అనంతపురంనాల్గవ అడిషనల్‌డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు జడ్జి తిరుమలరావు నింధితుడికి పది సంవత్సరాల జైలు శిక్ష రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. పక్కాగా దర్యాప్తు చేసిన దిశ డిఎస్పీ, సిఐలను, ప్రాసిక్యూషన్ తరుపున వాదించిన అడిషన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.సుజన, కోర్టు కానిస్టేబుళ్లు లక్ష్మినారాయణ, శివయ్యలను జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి అభినందించారు.

విద్యుత్ షాక్‌కు యువకుడు,ఎనుము మృతి

ఆత్మకూరు ఆగష్టు 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని మదిగుబ్బ గ్రామానికి చెందిన ఎనుముల ఆశోక్ 22 సం, అనే న్న యువకుడు ప్రమాదవశాస్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెందా డు.పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఎనుముల పెద్దన్న కుటుంబం పాలు మీద ఆధారపడి జీవనం సాగి స్తున్నారు.అందులో భాగంగా ప్రతి రోజు లాగానే సోమవారం కూడా వారికి ఉన్న ఐదు ఏనుములను గ్రామానికి సమీపాన గల బీడుభూమిలోకి తీసు కొనివెళ్లడన్నారు.గ్రామాన్నికి వినోదం అందించుటకు ఏర్పాటుచేసిన ఫైబర్‌నెట్ వైరు అనంతపురం నుండి మదిగుబ్బకు కరెంట్ పోల్ ద్వారా తీసుకొచ్చిన వైరు, క్రిందకు వేలాడుతున్న వైరు ఏనుముకు తగలడంతో వైరును విడిపించు క్రమంలో ఫైబర్‌వైరుకు ఉన్న ఇనుపవైరు విద్యుత్‌వైరుకు తగిలి దాని ద్వారా విద్యుత్ సరఫరా కావడంతో ఏనుము మృతి చెందినది.దీనిని గమనించని ఆశోక్ ఏనుముకు చుట్టుకున్న ఫైబర్ వైరును తీసివేయుటకు ప్రయత్నయం చేయుచుండగా అందులో సరఫరా అవుతున్న కరెంట్‌కు బలికావడం జరిగిందని యస్ఐ శ్రీనివాసులు తెలియజేశారు.ఉన్నఒక్కే కొడుకు మృతి చెందటంతో వృద్ధ దంపతుల భాద వర్ణాతీతం,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామన్నారు.